



2..లో

## టీడీపీ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కి అపూర్వ స్పందన

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఏప్రియల్ : 08 సోమవారం సంపుటి : 28 సంచిక : 74



# లబ్ధి చేకూరి ఉంటేనే ఓట్లు వేయండి

- శాడిస్టుల వ్యవహరిస్తున్న చంద్రబాబు
- కొనకనమిట్ల మేం సిద్ధం సభలో సీఎం జగన్

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వల్ల లబ్ది చేకూరి ఉంటేనే వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో మీరు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మమ్మల్ని మరోసారి అధికారంలో కూర్చోబెట్టాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైయస్సార్ ప్రభుత్వంలో లబ్ధి చేకూరకపోతే ఓటు వేయాల్సిన పని లేదంటూ స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం మార్కాపురం నియోజక వర్గంలోని కొనకనమిట్ల మండలం దొనకొండ అడ్డరోడ్డు వద్ద ఏర్పాటుచేసిన మేం సిద్ధం సభను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. వాలంటీర్లు పేద ప్రజలకు సేవలు అందిస్తుంటే, వారిని పనిచేయకుండా అడ్డుకున్న చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులను ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. వైకాపాకు అండగా ఉన్న గీతాంజలి అనే ఒక సోదరిని సోషల్ మీడియాలో టార్గెట్ చేసి వేధించి చనిపోయేలా చేసిన చంద్రబాబును వారి టీమును శాడిస్టులు అనక మరి ఏమంటారు అంటూ వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో 175 కు 175 ఎమ్మెల్యే సీట్లు, 25 కు 25 ఎంపీ సీట్లు గెలిచి డబుల్ సెంచరీ తో 2..లో








## శ్రీ అల్లూరి పోలేరమ్మను దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్న
## మార్కాపురం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా



అగ్ని న్యూస్, మార్కాపురం (ఏప్రియల్ 7): మార్కాపురం ప్రజల గ్రామదేవత శ్రీ అల్లూరి పోలేరమ్మ అమ్మవారికి ఉగాది పండుగ ముందు నిర్వహించే ఉత్సవాల్లో చివరి ఆదివారం రోజున జరిగే ప్రత్యేక పూజల్లో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొని అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే అన్నా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయ పూజరి ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను సభకు పరిచయం చేసిన జగన్









అగ్ని న్యూస్, మార్కాపురం:
వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారిని మేము సిద్ధం సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభకు పరిచయం చేశారు. ముందుగా ఒంగోలు పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని పరిచయం చేశారు. అనంతరం మార్కాపురం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబును పరిచయం చేశారు. అలాగే గిద్దలూరు నుండి పోటిచేస్తున్న కేపీ నాగార్జున రెడ్డిని, ఎర్రగొండపాలెం నుంచి పోటీ చేస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్ ను, దర్శి నుండి పోటీ చేస్తున్న బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి ని,కనిగిరి నుండి పోటీ చేస్తున్న నారాయణ యాదవ్ ను, కొండేపి నుండి పాడు చేస్తున్న ఆదిమూలపు సురేష్ ను, ఒంగోలు నుంచి పోటీ చేస్తున్న బాలినేని శ్రీనివాస్ రెడ్డిని సభకు పరిచయం చేశారు.
వచ్చే ఎన్నికల్లో ఎంపీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు ఏడు మంది ఎమ్మెల్యేలను గెలిపించాలని వైఎస్ఆర్సిపి నాయకులకు, కార్యకర్తలకు జగన్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## టీడీపీ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కి అపూర్వ స్పందన

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,దర్శి: దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కి ప్రజలనుంచి అపూర్వ స్పందన లభిస్తోంది. నియోజకవర్గ లోని పలు ప్రాంతాల్లో ఆమె ప్రచారానికి ప్రజలు విశేషంగా హాజరవుతున్నారు. ముఖ్యంగా మహిళలు, డాక్టర్ లక్ష్మీ కి మద్దతుగా తరలివస్తున్నారు. లేటు గా ఎంటర్ అయినా లేటెస్ట్ గా ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జనం నీరాజనం పలుకుతున్నారు. జనసేన, బీజేపీ ల మద్దతు,ప్రజల ఆశీస్సులతోగెలిచి తీరుతానని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చెపుతున్నారు.

## లబ్ది చేకూరి ఉంటేనే ఓట్లు వేయండి

మొదటి పేజీ తరువాయి

దమాకా మోగించాలని ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో మనదే విజయం అని మరోసారి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు నిర్విరామంగా చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామంటూ హామీ ఇచ్చారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీ ఇచ్చి పూర్తి చేశామని తెలిపారు. మార్కాపురం అభివృద్ధి కోసం మెడికల్ కాలేజీ ఇచ్చామని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో ప్రజలకు పనికొచ్చే ఒక్క పథకమైన అమలు చేశాడా అంటూ ప్రశ్నించారు. పేదల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేందుకే బాబు కూటమిగా వస్తున్నాడంటూ వ్యాఖ్యానించారు. ఆ కూటమి నుండి రక్షించుకునేందుకు మీరంతా నిర్భయంగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి మన పేదల ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు బాబుకు ఓటు వేస్తే మన పథకాలు ఆగిపోతాయని, మనం ప్రవేశపెట్టిన పథకాలు నచ్చకపోతేనే బాబుకు ఓటేయండి అంటూ హితవు పలికారు.ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మీకు మేలు జరిగితేనే ఓట్లు వేయండి అని అడిగే ధైర్యం ఉన్న గొప్ప నాయకుడు మన జగనన్న అని కీర్తించారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేయడమే మనందరి కర్తవ్యంగా భావించాలని పిలుపునిచ్చారు. మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు మాట్లాడుతూ పాదయాత్రలో చెప్పినవి, చెప్పనివి చేసి చూపించిన డైనమిక్ లీడర్ మన జగనన్న అని పేర్కొన్నారు. అలాంటి మంచి మనసున్న వ్యక్తిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. మార్కాపురం అభివృద్ధికి జగనన్న తీసుకున్న చొరవని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయడము, మెడికల్ కాలేజీకి అనుమతులు ఇచ్చి నిధులు ఇవ్వడము, ఇవన్నీ జగనన్న ప్రభుత్వంలోనే సాధ్యమయ్యాయి అని గుర్తు చేశారు. గత టీడీపీ ప్రభుత్వం ఏమి చేసిందో చెప్పాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటు తో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థులను గెలిపించుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. మేం సిద్ధం సభకు జిల్లాలో ఉన్న పలు ప్రాంతాల నుండి ప్రజలు తరలిరావడంతో సభ కిక్కిరిసిపోయింది.

## 59 మంది పిఓలు, ఏపీఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన కలెక్టర్



అగ్ని న్యూస్,ఒంగోలు (ఏప్రియల్ 7): ఎన్నికల సంబంధిత విధులను కేటాయించినా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్.దినేష్ కుమార్ చర్యలు తీసుకున్నారు. 59 మంది పీ.ఓ.లకు, ఏ.పీ.ఓ.లకు శనివారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఒకరిని సస్పెండ్ చేశారు. పిఓలకు, ఏపీఓలకు శిక్షణ ప్రక్రియలోభాగంగా జిల్లావ్యాప్తంగా శుక్రవారం జరిగిన మొదటి విడత ట్రైనింగ్ కార్యక్రమానికి ఈ 59 మంది గైర్హాజరు అయ్యారు. జీ.ఆర్.ఆర్. డివిజన్ -2 లోని ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ ఇంజనీర్ కార్యాలయ సూపరింటెండెంట్ మోతే రామారావు మద్యం తాగి ఈ కార్యక్రమానికి రావడంతో కలెక్టరు సస్పెండ్ చేసినట్లు కలెక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారి శ్రీకాంత్ తెలిపారు.

# అనుమానస్పద స్థితిలో గర్భిణీ మృతి

### - మృతిపై అనుమానం వ్యక్తం చేస్తున్న సోదరుడు



అగ్ని న్యూస్,కొమరోలు (ఏప్రియల్ 7): మండల కేంద్రం కొమరోలు లోని చర్చి వీధిలో నాలుగు నెలల గర్భవతి లంకోజి ప్రసన్న (30) తన ఇంట్లోనే బాత్రూంలో అనుమానాస్పద స్థితిలో తీవ్ర గాయాలతో మృతి చెందింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో బాత్రూంలో కాలుజారి కిందపడి మృతి చెందినట్లుగా భర్త నారాయణ తెలిపాడు.ప్రసన్న సోదరుడు మాత్రం మృతురాలి భర్త పై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.వీరిది కొమరోలు మండలం మొట్టపల్లి గ్రామం కాగా కొమరోలు నివాసం ఉంటున్నారని స్థానికులు చెబుతున్నారు.



# కోలాహలంగ టీడీపీ ఎన్నికల ప్రచారం

అగ్ని న్యూస్,దోర్నాల: పట్టణంలోని అమ్మవారిశాల ఏరియా, దోర్నాల పాతూరు, మెయిన్ రోడ్ నందు టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ మన్నే రవీంద్ర , యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు కుమారుడు గూడూరి అజిత్, కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా పాల్గొని ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబుని ముఖ్యమంత్రిగా, తమ తండ్రి ఎరిక్షన్ బాబుని ఎమ్మెల్యే గా, మాగుంట శ్రీనివాస రెడ్డిని ఎంపీ గా గెలిపించుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## శ్రీ అల్లూరి పోలేరమ్మ ఆలయంలో

# భక్తుల కోలాహలం

### - ఉగాది కి ముందు చివరి ఆదివారం కావడమే విశేషం



అగ్ని న్యూస్,మార్కాపురం ( ఏప్రియల్ 7): మార్కాపురం గ్రామ దేవత శ్రీఅల్లూరి పోలేరమ్మ అమ్మవారి కి ఉగాది పండుగ ముందు నిర్వహించే ఉత్సవాలలో చివరి ఆదివారం రోజున ప్రత్యేక అలంకరణ చేశారు.అమ్మవారు ఉగ్రరూపం తో భక్తులకు దర్శనమిచ్చారు.అమ్మవారిని దర్శించుకోవడానికి తెల్లవారుజాము నుండి పెద్ద ఎత్తున భక్తులు క్యూ లైన్ లో వేచి ఉన్నారు. భక్తులు కుంకుమ బండ్లతో వచ్చి దేవస్థానం ప్రాంగణంలో పొంగలి నైవేద్యం అమ్మవారి కి సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు.భక్తులతో కోలాహలంగా మారిన దేవస్థాన ప్రాంగణం. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి , సిబ్బంది శ్రీధర్ రెడ్డి లు ఏర్పాట్లు పూర్తి చేశారు.

## ముత్తుముల సమక్షంలో

## టీడీపీలో చేరిన 30 కుటుంబాలు



అగ్ని న్యూస్, కంభం (ఏప్రియల్ 7) : కంభం మండలం, దర్గా గ్రామంలో ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు దేమా రవి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 35 కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా టీడీపీలో చేరిన వారందరికీ టీడీపి కండువాలు కప్పి ముత్తుముల సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ముత్తుముల మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. గిద్దలూరు నుంచి తనను, ఒంగోలు ఎంపీ గా మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని కోరారు.

## టీడీపీ వైపు చూస్తున్న ఇరువురు ఎయంసీ డైరెక్టర్లు



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కి చెందిన ఎయంసీ డైరెక్టర్లు ఇరువురు టీడీపీ వైపు దృష్టి పెట్టారని సమాచారం. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి కి అనుకూలంగా వ్యవహరించాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే పార్టీ మారి టీడీపీ లోకి వెళ్ళాలా లేదా వైకాపా లోనే ఉండి, టీడీపీ కి అనుకూలంగా పని చేయాలా అనే అంశంపై ఆ ఇరువురు చర్చించుకుంటున్నట్లు వినికిడి.

## 29వ వార్డులో ఇంటింటికి

## మన కందుల







అగ్ని న్యూస్,మార్కాపురం( ఏప్రియల్ 7): పట్టణంలోని 29 వ వార్డులో ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారం మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి,కందుల విఘ్నేష్ రెడ్డి, కందుల రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం,జనసేన, బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డిని,ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున, మౌలాలి,నాలి కొండయ్య యాదవ్, బీజేపీ నాయకులు కృష్ణారావు,జనసేన నాయకులు తిరుమల శెట్టి వీరయ్య,పట్టణ తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, తెలుగు మహిళలు, 29 వ వార్డు నాయకులు,మహిళలు పాల్గొన్నారు.



## పెద్ద యాచవరం లో కందుల ఎన్నికల ప్రచారం

అగ్ని న్యూస్,మార్కాపురం( ఏప్రియల్ 7): నియోజకవర్గ ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి మార్కాపురం మండలంలోని పెద్ద యాచవరం గ్రామంలో తెలుగుదేశం నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్కాపురం ప్రత్యేక జిల్లా తోనే మార్కాపురం చుట్టుపక్కల ప్రాంతాల భూముల రేట్లు పెరిగి రైతులు బాగుపడతారని, వెలిగొండ ప్రాజెక్టు ను రెండు సంవత్సరాల్లో పూర్తిచేసి పొలాలకు సాగునీరు అందిస్తామని, త్రాగునీటికి కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తామని ఈ విషయాన్ని ప్రతిఒక్కరికి వివరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు జవ్వాజి రామాంజులరెడ్డి,కాకర్ల శ్రీనివాసులు,పెద్దయాచారం గ్రామం తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth
08 సోమవారం , మార్చి 2024

## 30 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక



అగ్ని న్యూస్, మార్కాపురం( ఏప్రియల్ 7): నియోజకవర్గ ఎన్డీఏ ఉమ్మడి కూటమి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి సమక్షంలో మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్ లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మార్కాపురం మండలంలోని రాజుపాలెం గ్రామంలోని ఎస్సీ పాలెం నకు చెందిన 30 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.పార్టీలో చేరిన వారిలో మాకం పిచ్చయ్య, మాకం చినగాలయ్య,మాకం అచ్చయ్య, మాకం ఏసోబు, మాకం నాగరాజు, మాకం చిన్నయ్య , మాకం రామయ్య, మాకం పెద్దన్న, గొంగటి బాబు, మాకు చిన్నయ్య (ట్రైలర్ ), ఎనిబేర చిన్న పౌలు, మాకం బాబు, మాకం చిన్నయ్య (తెల్లయ్య ), కె కీసరయ్య, కె మరియదాసు, మాకం రాజారావ్ , మాకం జీవయ్య, మాకం గణేష్ తదితర 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరిని కందుల నారాయణరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి రామాంజులరెడ్డి, నాయకులు కాకర్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మంగళకుంట లో రోహిత్ రెడ్డి ప్రచారం



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలంలోని మంగళకుంట గ్రామంలో ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారం కందుల రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి ని ,ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో రావి కపిల్ రెడ్డి,తర్లుపాడు మండలం తెలుగుదేశం నాయకులు, మంగళకుంట గ్రామ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్




### ఇస్కాన్ ఆధ్వర్యంలో అన్నదానం , ఉచిత వైద్య శిబిరం

అగ్ని న్యూస్, దోర్నాల ( ఏప్రియల్ 7): మంచిమనసుతో ఎదుటివారి కష్టాన్ని అర్థంచేసుకొని సహాయం చేసే మనసున్న మనుషులు ఎప్పటికి గుర్తుండిపోతారు.. సహాయం చేయాలన్న ఆలోచన హృదయాంతరాల్లో ధ్వనిస్తే చాలు. అభాగ్యుల కష్టం తీరుతుంది. ఈ మాటలు అచ్చంగా ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ కు సరితూగుతాయి.. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనం కోసం వెళ్లే భక్తుల కోసం ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.. ఇందుకోసం దోర్నాలలో ఉన్న ఇస్కాన్ సంస్థకు ట్రస్ట్ ఆర్థిక సహాయం అందించింది. ఈ మేరకు ట్రస్టు సభ్యులు డి. సాయి నవీన్ రెడ్డి ఇస్కాన్ దోర్నాల, శ్రీశైలంజనరల్ మేనేజర్అమల నిమయి దాస్ కు చెక్ అందించారు.. భక్తులకు ఉచిత భోజనాల కోసం ఈ సహాయం అందించింది. అంతేకాదు నడకదారి భక్తులకోసం మెడికల్ క్యాంపును కూడా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా అవసరమైన మందులను పంపిణి చేస్తోంది. ఇందుకోసం పలు ఫార్మా కంపెనీలు ఉచితంగా మందులు అందించేందుకు ముందుకు వచ్చాయి. వివిధ ప్రాంతాల నుంచి శ్రీశైలం వెళ్లే భక్తులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రస్ట్ నిర్వాహకులు కోరారు. భక్తుల కోసం భోజన సదుపాయం, మజ్జిగ ఏర్పాటు చేశామని అన్నారు..అలాగే ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మండు వేసవిలో మంచినీటి సరఫరాతోపాటు అంబలి, చలివేంద్రాలను ఏర్పాటు చేయడానికి ఇస్కాన్ సంస్థకు సహాయం అందించినట్టు తెలిపారు. నడకదారి యాత్రికులు డీహైడ్రేషన్ కు, ఒళ్ళు నొప్పులకు గురికాకుండా మందులు అందజేస్తున్నామని అన్నారు. ఇటీవల శివరాత్రి సమయంలో కూడా ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందించామని భవిష్యత్తులో కూడా మరిన్ని హెల్త్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు పేర్కొన్నారు.ఇదిలావుంటే ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ సంస్థ స్థాపించిన దగ్గరినుంచి ఇప్పటివరకూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించింది. కరోనా సమయంలో అయితే ఉచితంగా శానిటైజర్ తోపాటు మాస్కులు పంపిణి చేసింది. లాక్డౌన్లోనే ట్రస్ట్ ద్వారా వేలాది కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసింది.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత గత పదేళ్లలో..... దేశంలో ఏం జరిగింది..???

## మళ్లీ ఇప్పుడు బీజేపీకి ఎందుకు ఓటేయాలో మీరే చదవండి..!

1. దివ్య రాముని భవ్య రామమందిరం
2. ఆర్టికల్ 370 రద్దు , పూర్తైన భారత్‌లో కాశ్మీర్ విలీనం
3. జీడీపీ - డాలర్లు 3.8 ట్రిలియన్ (2014 ముందు కంటే రెట్టింపు)
4. ప్రపంచ ఆర్థిక ర్యాంక్ - 2014 లో ఉన్న 10 వ స్థానం నుండి 5 వ స్థానానికి
5. తలసరి ఆదాయం - రూ 115000 (2014 ముందు కంటే రెట్టింపు)
6. ఎగుమతులు - డాలర్లు 750 బిలియన్లు (2014 ముందు కంటే 400% పెరుగుదల)
7. మెట్రో సౌకర్యం ఉన్న నగరాలు - 20 (2014 ముందు కంటే 400% పెరుగుదల)
8. విద్యుత్ సౌకర్యం ఉన్న మారుమూల గ్రామాలు - 2014 లో ఉన్న 40% నుండి 100% కి
9. ఎక్స్‌ప్రెస్‌వే పొడవు - 4067 కి.మీ.లు (2014 నుంచి 600% పెరుగుదల)
10. జాతీయ రహదారులు - 53700 కిమీలు (రెట్టింపు)
11. రైల్వే పొడవు - 55198 కి.మీ (2014 నుంచి రెట్టింపు)
12. యునికార్న్ - కేవలం 1 నుండి 114
13. 1జిబి డేటా ధర - రూ200 నుండి రూ15
14. ఇంటర్నెట్ కనెక్షన్లు - 771.3 మిలియన్లు (1200% పెరుగుదల)
15. డిజిటల్ లావాదేవీలు - 4% నుండి 76.1%
16. ఐఐటి లు - 16 నుండి 23
17. ఐఐఎం లు - 13 నుండి 25
18. ఖాదీ విక్రయాలు - 6000 కోట్లు (6 రెట్లు పెరుగుదల)
19. మెట్రో - 860 కి.మీ (400% పెరుగుదల)
20. ఫారెక్స్ నిల్వలు - డాలర్లు 594 బిలియన్లు (రెట్టింపు)
21. రైల్వే విద్యుదీకరణ - 37000 ఆర్కేఎం లు (700% పెరుగుదల)
22. ఎంబీబీఎస్ సీట్లు - 100163 (రెట్టింపు)
23. మెడికల్ పీజీ సీట్లు - 65335 (మూడు రెట్లు)
24. ఎఐఐఎంఎస్ - 7 నుండి 22
25. మెడికల్ కాలేజీలు - 660 (రెట్టింపు)
26. విమానాశ్రయాలు - 148 (రెట్టింపు)
27. ఎఫ్డీఐ ఇన్‌ఫ్లోలు - డాలర్లు 596 బిలియన్లు (రెట్టింపు)
28. బ్యాంక్ మరియు జన్‌ధన్ ఖాతాలు - 35% నుండి 98%
29. హై స్పీడ్ రైలు - 0 నుండి 9
30. కొత్త రైలు ప్రారంభ సమయం - 2 నెలలు (800% పెరుగుదల)
31. పారిశుధ్యం - 39% నుండి 85%
32. గ్రామీణ రోడ్ల నిర్మాణం - 130 కిమీ/రోజు (రెట్టింపు)
33. విశ్వవిద్యాలయాలు - 723 నుండి 1100
34. మొబైల్ తయారీ - 5 కోట్ల నుండి 31 కోట్లు (ఇప్పుడు ఇండియా వరల్డ్ లీడర్)
35. గ్యాస్ కనెక్షన్లు - 55% నుండి 90%
36. సాధారణ సేవా కేంద్రాలు - 300000 (400% పెరిగింది)
37. ఆప్టికల్ ఫైబర్ - 0.2% నుండి 50%
38. ఐటీ రిటర్న్లు - 7 కోట్లు (రెట్టింపు)
39. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంక్ - 142 నుండి 70
40. ఇన్నోవేషన్ ఇండెక్స్ - 72 నుండి 57
41. ఇ-గవర్నమెంట్ ఇండెక్స్ - 118 నుండి 96
42. టూరిజం ఇండెక్స్ - 65 నుండి 40
43. వాతావరణ మార్పు సూచిక - 30 నుండి 14
44. ఇ-పార్టిసిపేషన్ ఇండెక్స్ - 40 నుండి 15
45. రక్షణ ఎగుమతులు - 16000 కోట్ల నుండి 100000 కోట్లు
46. ఓఆర్ ఓపి- అమలు చేయబడింది



47. సరిహద్దు మౌలిక సదుపాయాలు – 2000% పెంపు
48. రాఫెల్ ఫైటర్ జెట్స్ – 36
49. అపాచీ అటాక్ ఛాపర్స్ – 22
50. చినూక్స్ అటాక్ ఛాపర్స్ – 1551. యస్–400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ – 5 స్క్వాడ్రన్లు
52. ఇన్‌ఫ్రా వ్యయం – ?33.3 లక్షల కోట్లు (33 రెట్లు పెరుగుదల)
53. సంపద సృష్టి – రూ 187 లక్షల కోట్లు (14 రెట్లు పెరుగుదల)
54. బ్యాంక్ ఎన్పీఎ లు – 11% నుండి 1% కి తగ్గించబడింది
55. ఆయుష్మాన్ భారత్ – 30 కోట్ల (ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య సంరక్షణ పథకం)
56. మొబైల్ తయారీ ప్లాంట్లు – 200 (100 రెట్లు పెరిగాయి)
57. ప్రయోగించబడ్డ ఉపగ్రహాలు – 64 నుండి 466
58. గ్రామ పరిశ్రమల అమ్మకాలు – 128000 కోట్లు (4 రెట్లు పెరిగాయి)
59. సెమీ హై స్పీడ్ రైళ్లు వందే భారత్ – 0 నుండి 50
60. ఇస్రో బడ్జెట్ – 12600 కోట్లు (రెట్టింపు)
61. పులుల జనాభా – 2236 నుండి 2976
62. గోధుమల ఎంఎస్పీ రూ1400 నుండి రూ2275
63. బార్లీ ఎంఎస్పీ ?1100 నుండి ?1850
64. గ్రామ్స్  ఎంఎస్పీ– రూ3100 నుండి రూ5440
65. లెంటిల్ యొక్క ఎంఎస్పీ – రూ2950 నుండి రూ5425
66. ఆవాలు ఎంఎస్పీ రూ3050 నుండి రూ5650
67. కుసుమపువ్వు ఎంఎస్పీ – రూ3000 నుండి రూ5800
68. కాటన్ ఎంఎస్పీ (ఎంఎస్) – రూ3750 నుండి రూ6620
69. కాటన్ ఎంఎస్పీ (యల్ యస్) – రూ4020 నుండి రూ7020
70. జోవార్ హైబ్రిడ్ ఎంఎస్పీ – రూ1530 నుండి రూ3180
71. నార్మల్ జోవర్ ఎంఎస్పీ– రూ1550 నుండి రూ3225
72. బాజ్రా ఎంఎస్పీ రూ1250 నుండి రూ2500
73. రాగుల ఎంఎస్పీ రూ1550 నుండి రూ3846
74. సోయాబీన్ ఎంఎస్పీ రూ2560 నుండి రూ4600
75. సెసేం ఎంఎస్పీ రూ4600 నుండి రూ8635
76. నైజర్‌సీడ్ ఎంఎస్పీ రూ3600 నుండి రూ7734
77. పెసరపప్పు ఎంఎస్పీ రూ4600 నుండి రూ8558.
78. మినప్పప్పు ఎంఎస్పీ రూ4350 నుండి రూ6950.
79. సన్‌ఫ్లవర్ ఎంఎస్పీ రూ3750 నుండి రూ6760
80. ట్రిపుల్ తలాక్ రద్దు.
81. బిపియల్ కుటుంబాల కోసం 3.5 కోట్ల పక్కా గృహాలను నిర్మించారు.
82. సౌర శక్తి సామర్థ్యం – 74.30 జిడబ్ల్యు (30 రెట్లు పెరిగింది)
83. పవన విద్యుత్ సామర్థ్యం – 42633 యండబ్ల్యు (రెట్టింపు)
84. పేదలకు ఉచిత రేషన్.
85. పొరుగు దేశాలలో మైనారిటీలపై జరిగే అణచివేత/ అఘాయిత్యాలకు ముగింపు పలికేందుకు సిఎఎ ని అమల్లోకి తీసుకురావడం.
86. జియస్టీ అమలు
87. రైతులకు నగదు బదిలీ.
88. ట్రిపుల్ తలాక్ పై నిషేధం.
89. ఉగ్ర/నకిలీ నగదు చలామణిని అంతం చేయడానికి డీమోనిటైజేషన్.
90. అటల్ సేతు–భారతదేశంలో అతి పొడవైన సముద్ర వంతెన.
91. సుదర్శన్ సేతు–భారతదేశంలో అతి పొడవైన కేబుల్ వంతెన.
92. చీనాబ్ వంతెన–ప్రపంచంలోకెల్లా ఎత్తైన రైల్వే వంతెన.
93. అటల్ టన్నెల్–ప్రపంచంలోనే అతి పొడవైన హైవే సొరంగం.
94. దేశంలో టెర్రరిస్ట్ దాడులకు ముగింపు.
95. పాకిస్తాన్‌లో సర్జికల్ స్ట్రైక్స్ మరియు ఉగ్రకేంద్రాల ధ్వంసం.
96. పాకిస్తాన్‌లోని బాలాకోట్‌లో ఎయిర్‌స్ట్రైక్స్‌తో ఉగ్రమందను మట్టుబెట్టడం.
97. గాల్వాన్లో చైనాను చావుదెబ్బ తీయడం
98. అజ్ఞాతవ్యక్తుల హస్తాల్లో.. అంతర్జాతీయంగా ఉన్న భారతవ్యతిరేక, భారతవిచ్ఛిన్న కర శక్తుల హతం.



99. కతార్ ఉరిశిక్ష విధించిన 8 మంది నేవీ అధికారులను శిక్ష నుంచి తప్పించి క్షేమంగా వెనక్కు తీసుకురావడం.
100. ప్రభుత్వ నగదు బదిలీలను నేరుగా రైతులు/లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం ద్వారా, నిధుల దుర్వినియోగం ఆపి ప్రభుత్వ ఖజానాకు వేలాది కోట్ల ఆదా చేయడం
101. చంద్రయాన్ విజయం
102. విజయవంతమైన సూర్యుని వద్దకు ఆదిత్య ప్రయోగం
103. కాశీ కారిడార్
104. మహాకాల్ కారిడార్
105. ఉజ్వల యోజన ద్వారా గ్యాస్ కనెక్షన్లు
106. ద్రవీకరించిన యూరియా
107. నేషనల్ వార్ మెమోరియల్
108. కొత్త పార్లమెంట్ భవనం
109. రహదారి నాణ్యత సూచీ – 42 నుండి 88
110. పునరుత్పాదక శక్తి – 95.7 జిడబ్ల్యు (400% పెరుగుదల)
111. వ్యాక్సిన్‌తో భారతీయులనే గాక ప్రపంచంలోని అనేక దేశాల ప్రజలను కోవిడ్ మహమ్మారి నుండి కాపాడడం.
112. రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ, ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు
113. సూర్య ఘర్ పథకం ద్వారా ఇంటింటికీ ఉచిత విద్యుత్
114. వీధి విక్రేతలకు తక్కువ వడ్డీ వద్ద ఋణాలు. మంజూరైన 48 లక్షల లోన్లు. 37 కోట్ల డిజిటల్ లావాదేవీలు జరిపిన వీధి విక్రేతలు.
115. స్వచ్ఛభారత్ మిషన్ (అర్బన్) ద్వారా.. 100% బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలన. నగరాల్లో నిర్మించబడ్డ 62.8 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్లు.బహిరంగ మలమూత్ర విసర్జన లేని 4,335 నగరాలు.
116. స్వచ్ఛభారత్ (గ్రామీణ్) ద్వారా గ్రామాల్లో కల్పించబడ్డ 100% శానిటేషన్ సౌకర్యం. గ్రామీణ ప్రజలకు నిర్మించబడ్డ 11 కోట్ల మరుగుదొడ్లు.
117. రైతులు తాము పండించిన పంట నష్టపోకుండా.. నిల్వ మరియు శుద్ధి కేంద్రాల సామర్థ్యం 2014 లో ఉన్న ఏడాదికి 3 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 2023 కల్లా 23 లక్షల మెట్రిక్ టన్నులు ఏడాదికి (సామర్థ్యం 667% పెరుగుదల)
118. రైతులను మరియు రిటైయిలర్లను అనుసంధానం చేసే మెగా ఫుడ్ పార్కులు – 2014 లో 2 ఉంటే, 2023 కల్లా అవి 24 అయ్యాయి. (1100% పెరుగుదల)
119. రైతుల నుండి రిటెయిలర్లకు పంటను చేరవేసే సప్లై చైన్ మేనేజ్మెంట్ మౌలిక సదుపాయాలు – 2014 కు ముందు 3.6 లక్షల రైతు లబ్ధిదారులుంటే, 2023 కల్లా 20.8 లక్షల రైతులు లబ్ధి పొందారు. (478% పెరుగుదల)
120. పంట రవాణా ఖర్చుల్లో రైతులకు 50% సబ్సిడీ
121. 2014–15 తో పోల్చితే 2022–23 విద్యా సంవత్సరంలో ఉన్నత విద్యలో ప్రవేశం పొందిన 28% ఎక్కువమంది యువతులు.
122. జనధన్ బ్యాంక్ ఖాతాల్లో 56% మహిళలకు చెందినవే.
123. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద నిర్మించబడ్డ ఇళ్లలో 69% మహిళల పేరిట లేదా జాయింట్‌గా రిజిస్టర్ అయ్యాయి.
124. ప్రధానమంత్రి మాతృవందన యోజన క్రింద ఉచితంగా వైద్యపరీక్షలు చేయించుకున్న 4 కోట్ల మంది గర్భిణులు.
125. గర్భిణీ స్త్రీల పోషకాహారానికి ప్రతి ఒక్కరికి ?5 వేల చొప్పున 4 కోట్ల మందికి అందించడం జరిగింది.
126. సురక్షితం కాని గర్భవిచ్ఛిత్తిని అరికట్టడానికి అమల్లోకి తేబడ్డ కొత్త చట్టం – మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (అమెండ్‌మెంట్) యాక్ట్ 2021
127 అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్ ఇది ఒక చరిత్రాత్మక ఘట్టం ఇది కేవలం బిజెపి తోనే సాధ్యం.. నరేంద్ర మోడీ తోనే సాధ్యం.47. సరిహద్దు మౌలిక సదుపాయాలు – 2000% పెంపు


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appointed Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org


V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)